# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 01 ఫిబ్రవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8




## భద్రాచలం ఐటిసి ఫ్యాక్టరీలో టీఎన్టీయూసీ

# విజయకేతనం

### పొత్తులతో చిత్తయిన మిత్రపక్షాలు, ఐఎన్‌టియుసి

**మణుగూరు, జనవరి 31(నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం సార్ పాక ఐటిసి ఫ్యాక్టరీలో శుక్రవారం జరిగిన కార్మిక ఎన్నికల్లో ఉత్కంఠ భరితంగా జరిగింది. ఐటీసీలో ఓటు హక్కు కలిగిన మొత్తం కార్మికులు అధికారులు కలిపి 12 53 ఓట్లు ఉండగా, అందులో 12 52 ఓట్లు మాత్రమే పోలేనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ టిఎన్టియుసి, వైయస్సార్సీపి జనసేన కలిసిన పార్టీలు సంయుక్తంగా విజయకేతనం ఎగరవేశారు. భద్రాచలం ఐటిసి ఫ్యాక్టరీలో జరిగిన ఎన్నికల్లో టిఎన్టియుసి యూనియన్ మూడోసారి విజయకేతనం ఎగరవేయటం కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోలైన ఓట్లలో టిఎన్టియుసి తరఫున 480 ఓట్లు సాధించగా, దానికి అనుబంధంగా ఉన్న ఐఎన్టియుసి యూనియన్ 420 ఓట్లు సాధించింది. అలాగే మిత్రపక్షాలకు చెందిన బి ఎం ఎస్ యూనియన్ ఇరవై ఒక్క ఓట్లు సాధించింది. అలాగే బి ఆర్ టి యు యూనియన్ 310 ఓట్లు సాధించింది. అలాగే టి ఈ యు యూనియన్ 18 ఓట్లు సాధించింది ఇందులో మూడు ఓట్లు పనికిరాకుండా పోయినట్లు ఎన్నికల పరిశీలకులు వెల్లడించారు. టిఎన్టియుసి తరఫున కనకమెడల హరిప్రసాద్ ఐ టి సి ఫ్యాక్టరీలో ముచ్చటగా మూడోసారి విజయకేతనం ఎగరవేశారు. ఐటీసీ ఫ్యాక్టరీలో గుర్తింపు సంఘం ఎన్నికల కోసం అధికార ఐఎన్టీయూసీ వామపక్షాలకు చెందిన ఏఐటియుసి, సిఐటియు టిఆర్ఎస్ పార్టీ చెందిన యూనియన్లు విశ్వ ప్రయత్నం చేసిన చివరి దశలో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఐటిసి ఎన్నికల్లో డబ్బులు ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు ప్రతిపక్షాల ఆరోపిస్తున్నాయి. మొత్తం 1253 ఓట్లల్లో డబ్బు వరదగా ప్రవాహంగా వెదజల్లి ఓట్లను కొనుగోలు చేసినట్లు ప్రతిపక్ష యూనియన్లు బి ఎం ఎస్ బి ఆర్ టి యు యూనిలో

మిగతా2లో

## విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్



2లో

### వైభవంగా సమ్మక్క- సారలమ్మ గద్దెల ప్రతిష్ఠాపన

# మహోత్సవం

### దేశ గురువు సంజీవకుమార్ సిద్ధాంతి



**నర్సంపేట జనవరి 31(నినాదం న్యూస్):** నర్సంపేట పట్టణ పరిధిలోని రాజుపేట గ్రామం వద్ద దేశ గురువు సంజీవ కుమార్ సిద్ధాంతి తన గృహం వద్ద శుక్రవారం సమ్మక్క - సారలమ్మ గద్దెలు , కాళీమాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితులు (కమ్మపల్లి) కారంపూడి క్రిష్ణమూర్తి అద్వర్యంలో శాస్రోత్తంగా విఘ్నేశ్వర పూజ , వనం పూజ , చండిహోమం , భైరవ హోమం , నవగ్రహ పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సిర్రమల్ల సమ్మక్కఆలయ పూజారి చంద వీరయ్య చేతుల మీదుగా సమ్మక్క - సారలమ్మ గద్దెలు , కాళీమాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజుపేట ,గార్లగడ్డ తండా గ్రామ పెద్ధలు నర్సయ్య , భుంజంగరావు ,సురేష్ ,శ్రీను ,మాజీ సర్పంచ్ లు ,మాజీ ఎంపీటీసీలు,నర్సంపేట పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు.

**నర్సంపేట ప్రాంతంలో సమ్మక్క - సారలమ్మ దేవాలయం..**

నర్సంపేట -రాజుపేట వద్ద సమ్మక్క - సారలమ్మ ఆలయ నిర్మాణకర్త ఆలయపూజారి , దేశ గురువు సంజీవ కుమార్ సిద్ధాంతి మాట్లాడుతూ వన దేవతలైన ఆదిపరాశక్తి

మిగతా2లో




### ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..

# గద్దర్ జయంతి

**భీమదేవరపల్లి జనవరి 31 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద శుక్రవారం రోజు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గద్దర్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సమాజంలో భూస్వాముల దోపిడి,

మిగతా2లో

# గోమతి చక్రాల హారంతో లక్ష్మీ వేంకటేశ్వరుని దర్శనం



**అల్వాల్, జనవరి 31 (నినాదం న్యూస్):** ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోని మూలవిరాట్ శ్రీవారికి శుక్రవారం విశేష అభిషేకం నిర్వహించిన ఆలయ ప్రధాన్ అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు. అనంతరం గోమతి చక్రాల హారంతో అలంకరణ. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు మాట్లాడుతూ శ్రీ మహాలక్ష్మికి ప్రీతికరమైన, లక్ష్మీ స్వరూపం గోమతి చక్రాలు. గోమతి చక్రాలు ఉన్నచోట అన్నపానాదులకు లోటు ఉండదు, దృష్టి దోష నివారణ, ఎన్నో విశేషాలు ఉన్న ఇట్టి గోమాతి చక్రాలతో నేడు ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారు దర్శన భాగ్యాన్ని అనుగ్రహిస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వేంకట రమణ చార్యులు, అర్చకులు కొండపాక వేణు గోపాల చార్యులు, క్లర్క్ సంఘ సుధాకర్, శ్రీవారి సేవ భక్త బృందం అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఐటిసి ఫ్యాక్టరీలో టీఎన్టీయూసీ విజయకేతనం

(మొదటిపేజీ తరువాయి..)

ఆరోపిస్తున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఐటిసి ఎన్నికల్లో భారీ ఓటమి చవిచూడటం కాంగ్రెస్ పార్టీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. యూనియన్ ప్రచారంలో వైఫల్యాలు కారణంగానే ఓటమిపాలైనట్లు ఐఎన్టీయూసీ నేతలు పేర్కొంటున్నారు.

**విచిత్ర పొత్తులతో విజయకేతనం ఎగరేసిన టిఎన్టియుసి..**

తెలుగుదేశం అనుబంధ సంస్థ అయిన టిఎన్టియుసి యూనియన్ భద్ర శత్రువు అయిన వైఎస్ఆర్సిపి పార్టీతో చేతులు కలిపి ఐటిసి గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించినట్లు ఐ ఎన్ టి సి నేతలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఆంధ్ర ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ వైఎస్ఆర్ పార్టీకి పచ్చ గడ్డి వేస్తే బగ్గుమని విధంగా ఉన్న వైర వైవిధ్యాలు ఉన్న రెండు పార్టీలు ఐటిసి ఎన్నికల్లో కలిసి పని చేయటం విచిత్ర పొత్తులని వామ పక్షాలకి చెందిన యూనియన్ నేతలు కూడా బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఐటీసీ ఫ్యాక్టరీలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో రెండో స్థానంలో ఉన్న ఐఎన్టీయూసీ నేతలు పూర్తిస్థాయిలో పనిచేసే ఉన్నట్లయితే విజయం సాధించే అవకాశం ఉన్న ఆ దిశగా వాళ్ళు ప్రయత్నాలు కొనసాగించలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఐటిసి ఫ్యాక్టరీలో జరిగిన ఎన్నికల్లో మూడోసారి కూడా టిఎన్టిసి గెలవడం కార్మికులు స్థానికులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వైభవంగా సమ్మక్క- సారలమ్మ గద్దెల ప్రతిష్టాపన మహోత్సవం

(మొదటిపేజీ తరువాయి..)



సమ్మక్క-సారలమ్మ దేవతలు మా పూర్వీకుల నుండి ఇంటి ఇలవేల్పుగా వెలుగొందుతుంది. మానవులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మాపూర్వీకుల నుంచి నేర్చుకున్న సకల దోష నివారణ పూజలు అనుసరిస్తున్నట్లు తెలిపారు. ఏవరైన ఎదైనా సమస్యపై దోష నివారణకు గాను 8801803636 , 9989583007 నెంబర్ లకు ఫోన్ చేసి సంప్రదించగలరన్నారు. మేడారం ,ఖమ్మం పరిసర ప్రాంత గ్రామాలలో నూటపదికి పైగా గామ దేవతలు (బొడ్రాయి ) ప్రతిష్ట కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఈక్రమంలోనే కొట్లపెల్లి గ్రామం నందు బొడ్రాయి ప్రతిష్టించడం జరిగింది. నాలుగేళ్ళ క్రితం అమ్మవారి ఆజ్ఞ మేరకు కొట్లపెల్లి - ఏల్లాపూర్ వద్ద షెడ్డు ఏర్పాటు చేసి పులి ఆకారం గల రక్త సారలమ్మ విగ్రహం ప్రతిష్టించినట్లు తెలిపారు. అలా దేవుళ్ళ కార్యక్రమాలు చేపడుతున్న నాకు మీఇంటి వద్ద దేవాలయం ఏర్పాటు చేస్తే నీకు అన్నీ విధాల సహాకరిస్తానని వన దేవతలు కళలో కనించినట్లు తెలిపారు. ఈమేరకు నర్సంపేట ప్రాంత వాసులకు అందుబాటులో రాజుపేట వద్ద సమ్మక్క -సారలమ్మ గద్దెలతో పాటు కాళీమాత విగ్రహాన్ని ప్రత్రిష్టించి సమ్మక్క-సారలమ్మ దేవాలయంను నిర్మించడం జరిగిందన్నారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు దేవాలయాన్ని సందర్శించుకుని వనదేవతల అనుగ్రహం పొందవచ్చునన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గద్దర్ జయంతి

(మొదటిపేజీ తరువాయి..)

అణిచివేత, వెట్టి చాకిరి, వ్యవస్థలపై నిచ్చినమెట్ల కుల వ్యవస్థ ఆగడాలపై పోరాడిన యోధుడు గద్దర్, సమసమాజ నిర్మాణం కొరకు అంబేద్కర్ ఆశయాలైన బోధించు సమీకరించి పోరాడు అనే అంశాల ఆధారంగా జనాలను చైతన్య పరుస్తూ జీవితము మొత్తం పోరాడి సమాజానికి అంకితం చేసిన మహాయోధుడు గద్దర్ అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి జేఏసీ కన్వీనర్ ద్యాగల సారయ్య, కాంగ్రెస్ నాయకులు కొలుగురి రాజు, ఆదరి రవీందర్



మాట్ల వెంకటస్వామి ఏదులపురం తిరుపతి రేణిగుంట్ల బిక్షపతి, కండే సుధాకర్, జక్కుల అనిల్ మాడుగుల అశోక్ మాడుగుల వీరస్వామి బొల్లంపల్లి రమేష్, ఆదరి శ్రీనివాస్ శనిగరపు సదానందం, డబ్బా శంకర్ వేల్పుల పాపక్క, ఎలబోయిన రవి సాతూరి రాజమౌళి, మాచర్ల సదానందం, వేముల కుమారస్వామి, ముజ్జిక సంపత్

# విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

**మల్లాపూర్, జనవరి 31 (నినాదం న్యూస్):** ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ మల్లాపూర్ మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈ పరీక్షలో వి.వి రావు పేట విద్యార్థి గణేష్ మొదటి స్థానంలో విజేతగా నిలిచాడు. రాఘవ పేట విద్యార్థి సంతోష్ రెండవ స్థానంలో, మోడల్ స్కూల్ విద్యార్థి త్రివేణి మూడో స్థానంలో నిలిచారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి దామోదర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైన్స్ తో భవిష్యత్తులో ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చని విధ్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, లింగన్న, ఉపాధ్యాయులు అంజిరెడ్డి, రమణ రావు, కల్యాణి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం నూతన అధ్యక్షునిగా బరిగ రాజయ్య



**భీమదేవరపల్లి, జనవరి 31 (నినాదం న్యూస్ ):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర యాదవ సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా బరిగె రాజయ్య, ఉపాధ్యక్షులుగా బత్తిని శ్రీనివాస్, కార్యదర్శిగా కాల్వ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ డైరెక్టర్లుగా మర్రి దేవరాజ్, కాల్వ బిక్షపతి, పుట్ట మల్లయ్య, దాడి రాజు లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రాజయ్య మాట్లాడుతూ యాదవ కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్నికైన నూతన కమిటీ కి పలువురు అభినందనలు తెలియజేశారు.

# ఎంపీటీసీ స్థానాల ముసాయిదా విడుదల

**భీమదేవరపల్లి, జనవరి 31(నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలానికి చెందిన ఎంపీటీసీ స్థానాలకు ముసాయిదా విడుదల చేసినట్లు ఎంపీడీవో వీరేశం తెలిపారు. ఏ గ్రామాలను కలుపుతూ ఎంపిటిసి స్థానాల ఏర్పాటు అంశంపై అభ్యంతరాలు తెలిపేందుకు శుక్రవారం షెడ్యూల్ ప్రవేశపెట్టారు. ముసాయిదాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే మండల పరిషత్ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు.



# కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**● మహాదేవపూర్ ఎస్సై పవన్‌కుమార్**



**మహాదేవపూర్, జనవరి 31( నినాదం న్యూస్ ):** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ లో మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులుమొబైల్ ఫోన్లకు బానిసై విలువైన సమయాన్ని వృథా చేసుకోకూడదని ఇష్టపడి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని సూచించారు. అనంతరం ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టులో గెలుపొందిన విద్యార్థుల కు బహుమతుల ప్రదానం చేశారు. మొదటి బహుమతిగా కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని అలేఖ్య, రెండవ బహుమతి జిల్లా పరిషత్ బాలికల పాఠశాల మహాదేవపూర్ విద్యార్థిని మస్కయక్షిత, మూడో బహుమతి మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మహమ్మద్ ఇక్రాలు గెలుపొందారు. వీరు ఈ నెల 4 న జిల్లాస్థాయిలో జరిగే ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొన నున్నారు. మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ ఫిజికల్ సైన్స్ ఫోరం మండల అధ్యక్షుడు మడక మధు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండం రాజిరెడ్డి, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, బొక్కల ప్రభాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సారంగపాణి, పద్మతో పాటు మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్నదానానికి బియ్యం అందజేత



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ఆదివాసి ప్రజా యుద్ధ వీరుడు కొమరం భీం విగ్రహావిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమానికి క్వింటాలు బియ్యాన్ని కాంగ్రెస్ పార్టీ కన్నాయిగూడెం మండల ఇంచార్జి జాడి రాంబాబు నిర్వాహకులకు అందజేశారు. రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాలు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు శుక్రవారం కన్నాయిగూడెం మండల ఇంచార్జి జాడి రాంబాబు తుడుందెబ్బ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివాసి ప్రజాయుద్ధ వీరుడు కొమరం భీం విగ్రహావిష్కరణ లోని అన్నదాన కార్యక్రమానికి క్వింటాల్ బియ్యాన్ని ఆర్థిక కమిటీ అధ్యక్షులు పీర్ల శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు పోదెం బాబు, విద్యార్థి యూనియన్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ శశిందర్, మాజీ డైరెక్టర్ పోదెం శోభన్, ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబెర్ సునార్కని రాంబాబు, చొక్కారావు, నర్సింగరావు, సంతోష్, జాడి నరేష్, ఆలం సంతోష్, నాగేష్‌తో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారుల నిర్లక్ష్యం

# కాంట్రాక్ట్ కార్మికుల పాలిట శాపం

**● ఏఐటీయుసి బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్**




**మంచిర్యాల, (నినాదం న్యూస్):** బెల్లంపల్లి ఏరియాలోని క్వాలిటీ విభాగంలో ఐటి వింగ్ ద్వారా వాహనాలకు టోల్ గేట్స్ వద్ద జిపిఎస్/జిపిఆర్ఎస్ సిస్టం కోసం పని చేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందికి పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయుసి బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్ అన్నారు, శుక్రవారం రోజున బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ కి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్ట్ కార్మికులకు శాపంగా మారిందని అన్నారు.గత మూడు సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ,సింగరేణి సంస్థ అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు రావడంలో కాంట్రాక్టు కార్మికులు పరోక్షంగా అనేక విధాలుగా సహకరిస్తున్నప్పటికి సింగరేణి అధికారులు కాంట్రాక్ట్ కార్మికులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సింగరేణి అధికారులకు ప్రతినెల మూడవ తేదీలోపు వేతనాలు చెల్లించకుంటే , కాంట్రాక్టు కార్మికుల బాధలు అర్థమయ్యేవని ఆరోపించారు. హైదరాబాద్ కి చెందిన నీడ్స్ ఆఫ్ టెక్నాలజీ అనే సంస్థకు కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని సదర్ కాంట్రాక్టర్ కార్మికులకు గత ఐదు నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సింగరేణి సంస్థ కాంట్రాక్ట్ కార్మికులకు పీఎఫ్.ఈఎస్ఐ సౌకర్యం కల్పించడంలో కూడా విఫలమైందని అన్నారు. సింగరేణిలో ప్రతినెల 7వ తారీకు లోపు కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్మికులు జాడి సాయి, కోట ప్రవీణ్, మారం కుమార్, రాజేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు



## 3నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు...

**● జిల్లా ఇంటర్ విద్యాధికారి చంద్రకళ**

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ఫిబ్రవరి 03నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభంకానున్నాయని జిల్లా ఇంటర్ విద్యాధికారి చంద్రకళ తెలిపారు. జిల్లాలోని జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్ పరీక్షల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు పరీక్షా కేంద్రాలలో కావలసిన ఏర్పాట్లను ముందుగా చేసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు పరీక్షా సమయాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో 13 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో 1164 మంది రెండవ సంవత్సరం జనరల్ విద్యార్థులు, 241మంది రెండవ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానున్నారని, అందుకు తగిన ఏర్పాట్లను చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఈసీ 1 వీరేందర్, డీఈసీ 2 శ్రీనివాసు, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ భగవద్ గీత, పరీక్షా కేంద్రాల ముఖ్య పర్యవేక్షణ అధికారులు, సంబంధిత సబ్జెక్టు లెక్చరర్లు పాల్గొన్నారు.

# అతివేగం ప్రమాదకరం

**● కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి**



**మహాదేవపూర్ జనవరి 31 (నినాదం న్యూస్):** అతివేగం ప్రమాదకరమని కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఆటో డ్రైవర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఓవర్టేక్ చేయడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రోడ్డు భద్రత నియమావళిని ఉల్లంఘించడం అతివేగం వల్లనే అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఆటో యూనియన్ సభ్యులు గ్రామ ప్రజలు పోలీసులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



**మహాదేవపూర్ జనవరి 31, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో శుక్రవారం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా చెన్నూరు గ్రామానికి చెందిన మద్ద సమ్మయ్య 55 గత కొద్ది రోజులుగా కాళేశ్వర దేవస్థానం వద్ద పూలు అమ్ముకుంటూ జీవిస్తున్నాడని అతను కాళేశ్వరంలోని మంగలి కుంట చెరువులో పూలు తీసుకువచ్చి అమ్ముకుంటున్నాడని ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందగా గ్రామానికి చెందిన వ్యక్తి అతని భార్య రాజమ్మకు విషయం తెలుపగా మృతుడి భార్య మృతున్ని గుర్తించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఎస్సై తెలిపారు.

# వీరాంజనేయులు అత్యుత్తమ సేవలతో సమాచార శాఖకే మంచి పేరు

- 34 ఏళ్ల పాటు మచ్చలేకుండా విధుల నిర్వహణ
- సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె లక్ష్మణ్ కుమార్
- ఏపీఆర్ఓ వీరాంజనేయులు ఉద్యోగ విరమణ సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు
- సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు టీఎన్జీవో సంఘ ప్రతినిధులు, జర్నలిస్టుల ఘన సన్మానం



**కరీంనగర్, జనవరి 31(నినాదం న్యూస్) :** ఏపీఆర్ఓగా పనిచేస్తున్న మార్క వీరాంజనేయులు ఉద్యోగ విరమణ పురస్కరించుకొని సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం సాయంత్రం కరీంనగర్ ప్రెస్ భవన్ లో జరిగింది. అసిస్టెంట్ డైరెక్టర్ కె లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు సిబ్బంది, టీఎన్జీవో సంఘం నేతలు, జర్నలిస్టులు బంధుమిత్రులు, ఉద్యోగులు ఏపీఆర్ఓ వీరాంజనేయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ కె లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,క్రమశిక్షణ అంకితభావంతో వీరాంజనేయులు అత్యుత్తమంగా బాధ్యతలు నిర్వర్తించారని పేర్కొన్నారు. ఎప్పుడు ఎలాంటి నచ్చలేకుండా మధ్యతరగతంగా పనిచేశారని తెలిపారు. కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉద్యోగ బాధ్యత నిర్వహణలో నిత్యం పాలుపంచుకున్నామని చెప్పారు. మా శాఖ నుంచి ఒక కుటుంబ సభ్యులు పదవి విరమణ చేయడం బాధాకరమైనప్పటికీని, పదవి విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి అని తెలిపారు.

**ఉద్యోగానికి వన్నెతెచ్చిన వీరాంజనేయులు..**

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సంగెం లక్ష్మణరావు ఒక ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదలిగా పనిచేసిన ఏపీఆర్ఓ వీరాంజనేయులు ఆ పదవికే వన్నెతెచ్చారని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంగెం లక్ష్మణరావు పేర్కొన్నారు. ఏపీఆర్ఓ వీరాంజనేయులు టీఎన్జీఓ సంఘం ప్రతినిధులుగా కలిసి వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీఆర్వో వీరాంజనేయులు జిల్లాకు వచ్చి ఏడాది గడుస్తున్న సమాచార శాఖలో మంచి గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు ఏపీఆర్ఓ వీరాంజనేయులు ఘనంగా సన్మానించారు.

# ఉద్యోగ విరమణ సహజం : ఎంఈఓ మేనక

**వరంగల్, జనవరి31 (నినాదం న్యూస్) :** ఏ రంగంలో పనిచేసే ఉద్యోగికైనా జీవితంలో ఉద్యోగ విరమణ అనేది సహజమని మండల విద్యాశాఖ అధికారిణి పోదెం మేనక అన్నారు. శుక్రవారం మండలంలోని దోమెడ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోమండ్ల రామిరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ఎంఈఓ మేనక ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని అలాంటి పాత్రను రామిరెడ్డి సమర్థవంతంగా పోషించారని రామిరెడ్డి సేవలను కొనియాడారు. అనంతరం శాలువా, పూలమాలతో రామిరెడ్డి దంపతులను ఆమె సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షుడు చందా భద్రయ్య, రాజుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బానోతు బాలాజీ, ఉపాధ్యాయులు గొల్లమండ్ల



నాగరాజు, కృష్ణమూర్తి, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తే కఠిన చర్యలు : సజ్జనార్

**హైదరాబాద్,జనవరి31(నినాదం న్యూస్) :** విదేశీ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్ తదితర యాప్‌లకు ప్రచారం చేస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తున్నారు. రాష్ట్రంలో వీటిపై నిషేధం ఉన్నా.. అవేవీ పట్టనట్లుగా సోషల్ మీడియాలో డబ్బులకు కక్కుర్తిపడి ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లూయెన్సర్లు చెప్పడంతో గ్యాంబ్లింగ్ కు అలవాటైన వేలాది మంది యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. విదేశీ ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరికలు చేసింది. మీ ఇన్‌ఫ్లూయెన్స్‌తో గ్యాంబ్లింగ్‌కు అమాయకుల జీవితాలు బలి చేయొద్దని హెచ్చరించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తాజాగా ట్వీట్ చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కేంద్ర ప్రభుత్వం గతంలోనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. యువతను ఆన్‌లైన్ పందేలు, జూదం వైపు పురిగొల్పితే వినియోగదారుల రక్షణ చట్టం-2019, ఐటీ చట్టం- 2000 సెక్షన్ 79 ప్రకారం నేరమని హెచ్చరించింది అని సజ్జనార్ పేర్కొన్నారు. అయినా కొంత మంది ఇన్‌ఫ్లూయెన్సర్లు తమ స్వలాభం కోసం ఇష్టారీతిన ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుర్తుపెట్టుకోండి మీరంతా శిక్షార్హులు. మాకు లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు.. మేం ఏం చేసిన నడుస్తుందని అనుకుంటే పొరపాటే. సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లను ప్రమోట్ చేయడం ఆపండి. స్వార్థానికి పోయి అమాయకుల ప్రాణాలకు బాధ్యులు కాకండి అని సజ్జనార్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు తేల్చి చెప్పారు.

# వాషింగ్టన్ డీసీ విమాన ప్రమాదం

## - తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జనవరి31(నినాదం న్యూస్) :** అమెరికాలోని వాషింగ్టన్ డీసీ సవిరీపంలో ఘోర ప్రమాదం జరిగిన ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. ప్రయాణికుల విమానం, సైనిక హెలికాప్టర్ ఢీకొని, నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో 67 మంది ప్రాణాలు కోల్పోయారు. తాజాగా ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. 'వాషింగ్టన్ డీసీలో జరిగిన ఘోర ప్రమాదంలో అనేకమంది ప్రాణాలు కోల్పోవడం నన్ను ఎంతో బాధించింది. మృతులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నా. అమెరికా ప్రజలకు సంఫీభావంగా నిలబడతాం' అని మోదీ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరిన పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం వాషింగ్టన్ (చిజీబతతినిణబీనీని) సవిరీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమైంది. ఈక్రమంలోనే రక్షణశాఖకు చెందిన సికోర్స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉండగా.. హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారు. ఈ ఘటనలో వీరంతా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 31 (నినాదం న్యూస్) :** ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు నరేందర్ రెడ్డి ఇప్పటికే విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికీ కేటాయిస్తుందో తెలియక ఇన్ని రోజులు ఎదురుచూసిన పట్టభద్రుల కు చివరికి విద్యావేత్త ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డిని ప్రకటించడంతో ఇకపై ప్రచారం మరింత విస్తృతంగా జరగనుంది. గత రెండు నెలలుగా నరేందర్ రెడ్డి పట్టభద్రుల ను స్వయంగా కలుస్తూ వారి సమస్యలపై స్పందిస్తూ గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు.

# అన్నం ప్రవీణ్ ఉద్యమకారుడు చేసిన వ్యాఖ్యలు అర్థం లేనివి

## - యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్



**జమ్మికుంట, జనవరి31 (నినాదం న్యూస్) :** బిజెపి యువ మోర్చా నాయకులు బండి సంజయ్ వద్ద మెప్పు కోసం యువ నాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు అన్నం ప్రవీణ్ పట్ల చేసిన వాక్యలు అర్థం లేనివని వారు చేసిన సత్యదూరమైన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్ అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ చరిత్రకారుడైనా గద్దర్ ని అవమానకరంగా మాట్లాడితే అన్నం ప్రవీణ్ స్పందించడం తప్పా అని ఆయన ప్రశ్నించారు.అన్నం ప్రవీణ్ అధికారం కోసం పార్టీలు మారుతాడని అసత్య ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు నిజం తెలుసుకొని మాట్లాడితే సభ్యతగా ఉంటుందనీ తెలిపారు.అన్నం ప్రవీణ్ తెలంగాణ ఉద్యమం కోసం నిస్వార్థంగా అనేక త్యాగాలు చేశారనీ అన్నారనీ జీవితాన్ని పనంగా పెట్టారనీ జైలు జీవితం గడిపారనీ తెలిపారు.అయినా వెనకడుగు వేయకుండా విద్యార్థులు, యువకులను చైతన్య పరిచి ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన నాయకుడు అన్నం ప్రవీణ్ అని అన్నారు.గత అధికార పార్టీ బిఆర్ఎస్ తన సిద్ధాంతాలను మార్చుకునప్పుడు ఆ పార్టీ విధానాలను వ్యతిరేకించి అప్పటి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ లో చేరిన ఆయన ఎన్నడూ అధికారం కోసం చూడలేదనీ ఉద్యమకారులు ఎప్పుడు వారి సిద్ధాంతాలను మార్చుకోరని తెలిపారు.ఎదుటి వారి గురించి మాట్లాడే ముందు మీ నాయకత్వం నాలుక అదుపులో పెట్టుకుంటే మంచిదని, అర్థరహిత ఆరోపణలు మా నాయకుల మీద చేస్తే ఊరుకోమని బీజేపీ నాయకత్వాన్ని హెచ్చరించారు.

# సీఎం రేవంత్ రెడ్డితో దేశ్‌పాండే ఫౌండేషన్ సభ్యుల భేటీ

## - కస్తూర్బా పాఠశాలలను దత్తత తీసుకోవాలన్న సీఎం

**హైదరాబాద్, జనవరి31 (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దేశ్ పాండే ఫౌండేషన్ సభ్యులు కలిసి తాము చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. గ్రావిరీణ ప్రాంతాల్లో సామాజిక, ఆర్థిక పరిస్థితుల మార్పు కోసం పని చేస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఆంగ్లంలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచడానికి పనిచేస్తున్న సంస్థ..అని రాష్ట్రంలో తమ కార్యక్రమాల విస్తరణకు ప్రభుత్వ సహకారం కోరారు. రాష్ట్రంలోని కస్తుర్బా బాలికల పాఠశాలల్లో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి సూచించారు. మహబూబ్ నగర్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను దత్తత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలకు అంగీకరించిన ఫౌండేషన్ సభ్యులు అందుకు అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. పాల్గొన్న మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు ,సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు గురురాజ్ దేశ్ పాండే, జయశ్రీ దేశ్ పాండే, రాజు రెడ్డి, జీ.అనిల్.

# ఎక్సైజ్ అకాడమీలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకస్మిక తనిఖీ

**- అకాడమీ పనితీరుపై ఆరా తీసిన జూపల్లి**

**హైదరాబాద్, జనవరి31 (నినాదం న్యూస్) :** బండ్లగూడలోని ఎక్సైజ్ అకాడమీలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకస్మిక తనిఖీ చేశారు. అకాడమీ పనితీరును అధికారులు మంత్రికి వివరించారు. అకాడమీ అంతా కలియతిరిగిన మంత్రి ఆయా విభాగాల పనితీరు తెలుసుకున్నారు. అనంతరం ప్రస్తుతం అకాడమీలో శిక్షణ పొందుతున్న 129 మంది మంది మహిళా ట్రైనీ కానిస్టేబుళ్లతో సంభాషించారు. శిక్షణ తరగతుల్లో చెబుతున్న పాఠాలు, ఫిజికల్ ట్రైనింగ్ గురించి చర్చించారు. అకాడమీలో భోజనం ఎలా ఉందని? నీటి సమస్య ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. అకాడమీలో అందుతున్న సేవలు, అక్కడి సౌకర్యాలు, శిక్షణ తరగతులు, ఇతర అంశాల గురించి శిక్షణ పొందుతున్న ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్స్ ను అడిగి తెలుసుకున్నారు. ట్రైనీలను ఉద్దేశించి మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న పోటీని తట్టుకుని.. మీరంతా ఎంతో కష్టపడి, స్వయంకృషితో ఈ ఉద్యోగానికి ఎంపికయ్యారని అభినందించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సమాజానికి మేలు చేసేలా సేవలు అందించాలని, అంకితభావంతో పని చేయాలని కోరారు. సమాజ శ్రేయస్సుకు మాదకద్రవ్యాల నియంత్రణ ఎంతో ముఖ్యమని, గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం, సారా అమ్మకాలు, రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టి, వాటి బారి నుంచి యువతను కాపాడేందుకు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. మంత్రి వెంట ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ, అబ్కారీ శాఖ కమిషనర్ చేవూరు హరికిరణ్ ఉన్నారు.

# రాష్ట్రపతి ముర్ముపై సోనియా అసహజ వ్యాఖ్యలు

**- తీవ్రంగా ఖండిరచిన రాష్ట్రపతి భవన్**

**- సోనియాది పూర్ టేస్ట్ అంటూ కామెంట్స్**

**న్యూఢిల్లీ,జనవరి31(నినాదం న్యూస్) :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేత, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. సోనియా గాంధీ వ్యాఖ్యలపై ఇప్పటికే బీజేపీ నేతలు విరుచుకుపడుతుండగా.. తాజాగా సోనియా గాంధీ కామెంట్స్‌పై రాష్ట్రపతి కార్యాలయం స్పందించింది. సోనియా వ్యాఖ్యలకు ధీటుగా అదే రేంజ్‌లో సెట్కైరికల్‌గా రాష్ట్రపతి కార్యాలయం కౌంటర్ ఇచ్చింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్లో చేసిన ప్రసంగంపై సోనియా గాంధీ వ్యాఖ్యలు దురదృష్టకరం. ఆమె వ్యాఖ్యలు పూర్తిగా ఖండిరచదగినవి. రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీది పూర్ టేస్ట్ అంటే పేలవమైన అభిరుచి అంటూ రాష్ట్రపతి కార్యాలయం కౌంటర్ ఇచ్చింది. సోనియా కామెంట్స్‌కు ఏకంగా రాష్ట్రపతి ఆఫీస్ రియాక్ట్ కావడం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ క్రమంలోనే రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీ స్పందించారు. పార్లమెంట్ ప్రాంగణంలో ఆమె విరీడియాతో మాట్లాడుతూ.. 'ప్రసంగం చివరికి రాష్ట్రపతి చాలా అలసిపోయారు. ఆమె మాట్లాడలేకపోయింది. అంతగా చదవాల్సింది కాదు. పూర్ థింగ్' అంటూ ప్రెసిడెంట్ స్పీచ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సోనియా వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ బద్దమైన అత్యున్నత స్థానంలో ఉన్నప్పటికీ గిరిజనులను అవమానించడం కాంగ్రెస్‌కు అలవాటు అయిపోందని బీజేపీ నేతలు విమర్శలు గుప్పించారు. ఆదివాసీ, గిరిజనులు అంటే కాంగ్రెస్ కు చిన్నచూపని.. సోనియా గాంధీ వ్యాఖ్యలతో ఆ విషయం మరోసారి స్పష్టమైందన్నారు.

# రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా, రాహుల్ విమర్శలు

**- ఎస్సీ,ఎస్టీలంటే కాంగ్రెస్‌కు గౌరవం లేదు**

**- తీవ్రంగా స్పందించిన బిజెపి అధ్యక్షుడు నడ్డా**

**న్యూఢిల్లీ,జనవరి31(నినాదం న్యూస్) :** రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్షాలు దాడిని షురూ చేశాయి. పార్లమెంటు ప్రాంగణంలో రాష్ట్రపతి ప్రసంగంపై గాంధీ కుటుంబం చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. అయితే బడ్జెట్ సెషన్ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగం గురించి కాంగ్రెస్ ఎంపీ సోనియా గాంధీ మాట్లాడుతూ, ద్రౌపది ముర్ము చాలా అలసిపోయిందని.. పూర్ లేడీ అని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ప్రెసిడెంట్ ప్రసంగం 'బోరింగ్' అని వ్యాఖ్యానించారు. అసలేం జరిగిందంటే.. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం గాంధీ కుటుంబ సభ్యులు పార్లమెంట్ వెలుపలకు వచ్చారు. ఆ సమయంలో.. విరీడియా వాళ్లు వారి స్పందనను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో సోనియా తొలుత ప్రెసిడెంట్ ప్రసంగాన్ని ఫాల్స్ ప్రామిస్ అని అభివర్ణించారు. అప్పుడు పక్కనే ఉన్న రాహుల్ బోరింగ్ అని వ్యాఖ్యానించారు. ఆపై సోనియా గాంధీ బదులిస్తూ, 'చివరికి రాష్ట్రపతి చాలా అలసిపోయారు. ఆమె మాట్లాడలేకపోయింది. పూర్ థింగ్' అని అన్నారు. ఈ సమయంలో ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు, కానీ ఆమె ఏవిరీ మాట్లాడలేదు.
÷రీష్ట్రపతిపై ఈ కామెంట్స్ చేయడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిరచింది. ఈ వ్యాఖ్య దేశంలోని మొదటి గిరిజన మహిళా రాష్ట్రపతిని అవమానించడమేనని పేర్కొంది. ఈ వ్యాఖ్య కాంగ్రెస్ నీచ రాజకీయ స్వభావాన్ని బహిర్గతం చేస్తుందని బీజేపీ సీనియర్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ అంశంపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా తీవ్రంగా స్పందించారు. గౌరవనీయుల్కైన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై సోనియా చేసిన కామెంట్స్‌ను తనతో పాటు ప్రతి బీజేపీ కార్యకర్త ఖండిస్తున్నట్లు చెప్పారు. ఇటువంటి పదాలను ఉద్దేశపూర్వకంగా వాడటం ద్వారా కాంగ్రెస్ పార్టీ పేద, గిరిజన వ్యతిరేక వైఖరి స్పష్టమైందన్నారు. గౌరవనీయుల్కైన రాష్ట్రపతికి, భారతదేశంలోని గిరిజన సంఘాలకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని జేపీ నడ్డా డిమాండ్ చేశారు.

నీళ్లమీద రేవంత్‌రెడ్డి

# నీచ రాజకీయం

**- రాజకీయాలకు అతీతంగా ప్రజలకు మేలు చేయాలి**

**- కేసీఆర్ పథకాలను కొనసాగించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్**

**హైదరాబాద్,జనవరి31(నినాదం న్యూస్) :** నీళ్ళ మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయం చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో "నీళ్లు - నిజాలు"పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. నీటి విషయాల్లో రాజకీయం చేయడం మానేసి నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయానికి గోదావరి వరదను కూడా తట్టుకొని మేడిగడ్డ బ్యారేజీ మేరునగధీరుడిలా నిలబడిరదన్నారు. కేసీఆర్ పూర్తి చేసిన ప్రధాన ప్రాజెక్టుల్లో మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను ప్రభుత్వం పూర్తి చేయాలన్నారు. రాజకీయాలకు అతీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజనీతజ్ఞతను ప్రదర్శించాలన్నారు. వైఎస్ఆర్ ప్రారంభించిన ఆరోగ్య శ్రీని కేసీఆర్ కొనసాగించారని.. కాంగ్రెస్ ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తుచేశారు. అదే తరహాలో కేసీఆర్ ప్రారంభించిన పనులను సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మిస్ గైడెడ్ మిస్సైల్‌లా పనిచేస్తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్ శత్రువు అని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని.. కానీ మన జలాలను తరలిస్తున్న ఆంధ్రా పాలకులు మన శత్రువులని ఆయన గమనించాలి. ఆంధ్ర కేడర్‌లో పనిచేసిన ఆదిత్యానాథ్ దాస్‌ను బాధ్యతల నుంచి తొలగించాలి. కృష్ణ ట్రైబ్యునల్‌లో రాష్ట్రం తరఫున బలంగా వాదనలు వినిపించాలి" అని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అవిశ్రాంతంగా పని చేస్తేనే కోటి ఎకరాల మాగాణంగా మారిందని చెప్పుకొచ్చారు. ఎంతో మంది మేధావుల, ఇంజనీర్ల కృషి ఫలితమే అనేక ప్రాజెక్టుల నిర్మాణమన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధిలో నీటి వనరులు ఒక ప్రధాన అంశంగా పెట్టుకొని ముందుకెళ్లామని.. కానీ ఈ ప్రభుత్వం జలవనరుల రంగాన్ని విర్మిస్తోందని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏళ్లలో కేవలం 50 లక్షల ఎకరాలకు నీళ్లందించారని.. కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లలో కోటి ఎకరాలకుపైగా నీళ్లందించామని వెల్లడిరచారు. కాలంతో పోటీ పడి ప్రపంచంలోనే అత్యద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారన్నారు. కోటి 24 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రాజెక్టులను పూర్తి చేశామని ఎమ్మెల్సీ తెలిపారు. ఇన్నాళ్లు కాంగ్రెస్, టీడీపీలే అన్యాయం చేశాయనుకుంటే... ఇప్పుడు వాటికి బీజేపీ తోడయ్యిందని విరుచుకుపడ్డారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద కేంద్ర బలగాలను మోహరింపజేశారని.. కేసులు వేసి ప్రాజెక్టులను అడ్డుకున్న నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అంటూ విమర్శించారు. జలవనరుల విషయాల్లో ఇతర రాష్ట్రాల్లో పార్టీలకు అతీతంగా ఒక్కటవుతారని.. కానీ తెలంగాణ మాత్రం కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు పనికిరావని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. నీళ్లు ఇవ్వక రైతుల పొట్టకొడుతున్నారని విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా, ఇరిగేషన్ శాఖ మంత్రి సొంత జిల్లాలో పంటను ఎండగొట్టారన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే సీతారామ ఎత్తిపోతల పథకం పనులు దాదాపు పూర్తి అయ్యిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని ఆర్భాటంగా ప్రారంభించినా ఆ ప్రాజెక్టు ద్వారా చుక్క నీరు కూడా ఇవ్వలేదని ఎమ్మెల్సీ కవిత విమర్శలు గుప్పించారు.

# మా నాన్న ఆశీర్వాదం వల్లే పద్మభూషన్ వచ్చింది

**- సొంత లాభం కొంతమానుకొని సమాజం కోసం చేయాలి**

**: నందమూరి బాలకృష్ణ**

**హైదరాబాద్, జనవరి31 (నినాదం న్యూస్) :** మా నాన్న గారి ఆశీర్వాదం వల్లే పద్మ భూషణ్ వచ్చింది' అని నందమూరి బాలకృష్ణ అన్నారు. శుక్రవారం నాడు బసవతారకం ఆస్పత్రిలో బాలయ్యకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. పద్మ భూషణ్ తనను వరించిందన్నారు. పదవులు మనకు అలంకారం కాదని.. మనకు పదవులు అలంకారం కావాలని అన్నారు. తాను ఎప్పుడూ ఏదీ ఆశించి చేయలేదన్నారు. ఇది తన నాన్న ఆశీర్వాదం అని పేర్కొన్నారు. ఇలాంటి సన్మానాలు మరింత బాధ్యతను పెంచుతాయని చెప్పారు. ఇంకా చాలా విషయాలు బాలయ్య మాట్లాడారు. 'నాకు వచ్చిన ఈ అవార్డు మీకు అందరికి వచ్చినట్లే. ఈ రోజు నాకు వచ్చిన అవార్డు రేపు మీకు రావచ్చు. స్వంత లాభం కొంత మానుకొని సమాజం కోసం పని చేయండి. వరుసగా నాలుగు సినిమాలు హిట్ అవటం, వరుసగా మూడుసార్లు గెలవటం, ఇప్పుడు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉంది. నా కుటుంబం అయిన.. బసవతారకం, హిందూపూర్ నియోజకవర్గం ప్రజలు వారికి అవార్డు వచ్చినట్లు భావిస్తున్నారు. ఎన్నో జన్మల పుణ్యం అయితే ఇలాంటి కుటుంబం దొరుకుతుంది. కాలం మారుతుంది. కాన్సర్ పెరుగుతుంది. దానికి తగ్గట్లుగా మనం పయనించాలి. కొత్త మెషినరీస్‌కి స్వాగతం పలకాలి. మా అమ్మ గారి ఆశయం కోసం ఎంతో మందికి తక్కువ ఖర్చుతో వైద్యం చేస్తున్నాం. సహకారం అందిస్తున్న దాతలకి, ప్రభుత్వాలకి, బ్యాంకర్స్‌కి కృతజ్ఞతలు. కళారంగానికి చేసిన సేవలు మరువలేనిది. దానికి గుర్తింపే ఈ గొప్ప అవార్డు. ఏ సినిమా చేసినా ఎంతో ఆలోచించి చేస్తాం. ఈ అవార్డు మా నాన్న, అమ్మకి అంకితం. మా నాన్న ఎన్నో సేవలు చేశారు. ఆయనకి భారతరత్న రావాలి.' అని బాలకృష్ణ అన్నారు. పద్మ భూషణ్ అవార్డు అందుకున్న సందర్భంగా నందమూరి బాలకృష్ణకు బలవతారకం ఆస్పత్రిలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలకృష్ణ, వసుంధర దంపతులు హాజరయ్యారు. బసవతారకం హాస్పిటల్‌లో అడ్వాన్స్‌డ్ రోబోటిక్ డివెన్సీ ఎక్విప్‌మెంట్‌ను బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బాలయ్య.. దీని ద్వారా అతి తక్కువ ఖర్చుతోనే అత్యంత తక్కువ పెయిన్‌తో ఖచ్చితమైన వైద్యం అందించే వీలుంటుందని చెప్పారు. శస్త్ర చికిత్సలో అత్యాధునిక వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని, ఈ విషయంలో గర్వపడుతున్నామని పేర్కొన్నారు. 800 లకు పైగా రోబోటిక్ సర్జరీలు చేశామని బాలకృష్ణ తెలిపారు. దేశంలోనే ఇన్ని రోబోటిక్ సర్జరీలు చేసిన ట్రస్ట్ ఒక్క బసవతారకం హాస్పిటల్ మాత్రమేనని చెప్పారాయన. కార్పొరేట్ హాస్పిటల్స్‌తో పోలిస్తే యాభై శాతం తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తున్నామన్నారు. రోబోటిక్ సర్జరీ ద్వారా క్యాన్సర్ రోగులు త్వరగా కోలుకుంటారని.. సంకల్పం, సేవ బలంతో ముందుకు సాగుతున్నామని బాలయ్య పేర్కొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 31 (నినాదం న్యూస్):** బాలికల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు వెళ్లాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి అన్నారు. శుక్రవారం బేటి బచావో - భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని, చదువులపై ప్రత్యేక శ్రద్ధ కలిగి, ఉత్తమ లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలని సూచించారు. బాలికలు, మహిళల సంక్షేమం కోసం న్యాయవ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం జిల్లా మహిళా, సంక్షేమ శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఆపత్కర పరిస్థితిల్లో బాలికలు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ను సంప్రదించాలని తెలిపారు. పిల్లల రక్షణ కొరకు పోక్సో చట్టం ద్వారా బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. బాలికలు, మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త సౌజన్య, డిస్ట్రిక్ట్ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ మహమ్మద్ సందాని, మహిళా సాధికారత కేంద్రం, ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక, పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నూరు శాతం ఇంటి పన్ను, నీటి పన్ను వసూలు చేయాలి

### - ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించాలి
### -జిల్లా అదనపు కలెక్టర్



**కోదాడ,జనవరి 31(నినాదం న్యూస్):** కోదాడ మున్సిపాల్టీ లో నూరు శాతం ఇంటి పన్ను, నీటి పన్ను వసూలు చేయాలని అధికారులకి జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపాల్టీ ప్రత్యేక అధికారిపి రాంబాబు సూచించారు. శుక్రవారం కోదాడ పురపాలక సంఘ కార్యాలయంలో వివిధ విభాగముల అధిపతులతో సమీక్షా సమావేశము నిర్వహించినారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో యల్.ఆర్.యస్. స్కీమ్ క్రింద వచ్చిన ధరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా, పట్టణములో పారిశుద్ధ్య కార్యక్రమములు రోజు వారీగా నిర్వహించవలసినదిగా ఆదేశించారు. తదుపరి కట్టకొమ్ముగూడెం బైపాస్ రోడ్డు ఖాళీ స్థలములో ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ తయారిలో భాగంగా అన్ మ్యాన్ ఏరియల్ వెహికిల్ (యుఏవి/డ్రోన్) ద్వారా సర్వేను ప్రారంభించినారు. ఈ మాస్టర్ ప్లాన్ తయారిలో పాల్గొను సర్వే ఆఫ్ ఇండియా టీమ్ వారిని వివరములు అడిగి తెలుసుకున్నారు. త్వరగా సర్వే కార్యక్రమమును పూర్తి చేయవలసినదిగా తెలియజేసారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఏ.రమాదేవి, డిస్ట్రిక్ట్ టౌన్ ప్లానింగ్ అధికారి మాధవి , టౌన్ ప్లానింగ్ అధికారి జి.రమేష్, మేనేజరుబి.సాయిలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ యమ్. ప్రసాద్, అకౌంటెంట్ షేక్ హమీద్ బాబా, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


### మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్

# పుట్ట కిషోర్‌కు సన్మానం



**సూర్యాపేట ప్రతినిధి జనవరి 31 నినాదం న్యూస్ :** మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ ను శుక్రవారం టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మరియు సూర్యపేట మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మెమెంటో అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ వైస్ చైర్మన్ గా తనకు అవకాశం కల్పించిన గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు.

# గిరిజనులకు అందని ప్రభుత్వ పథకాలు



**బీర్ పూర్ జనవరి 31:** జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలం లోని కండ్లపెల్లి గ్రామం లోని నాయకపు గుడెం లో దాదాపు 60 కు టుంబాలు. ఉంటాయి విరు దాదాపు 10 దశాబ్దాల నుండి వారి పూర్వీకుల నుండి పురి గుడిసెలలో నివాసం ఏర్పాటు చేసుకోని. గ్రామానికి 1 కిలో మీటరు దూరంలో ఉన్న అడవి ప్రక్కన నివాసం ఉంటున్నారు. వీరికి గ్రామానికి వచ్చే ప్రభుత్వ పతాకాల తాజాగా నిర్వహించిన. గ్రామ సభలో చూపెట్టిన లిస్టులో ఇందిరమ్మ ఇళ్లు.ఇందిరమ్మ ఆత్మీయభరోసా. నూతన రేషన్ కార్డులు.ఏఒక్కరి పేరులేదు.దిని పై రెవెన్యూ పరిశీలకులు శ్రీనివాస్ వివరణా కోరగా.నాయికపు గుడెం గుడిసెలు రిజర్వ్ ఫారెస్ట్ కిందికి వస్తున్నాయి. అని వీరికి ప్రభుత్వ పతాకాలు అందుత లేవని తెలిపారు. నాయికపు గుడెం 10 దశాబ్దాల నుండి వారి పూర్వీకులు పూరి గుడిసెలలో నివాసం ఏర్పాటు చేసుకొని ఉంటూ గ్రామపంచాయతీలో లెక్కల ప్రకారం ఇండ్లు గ్రామపంచాయతీ వెబ్ సైట్ లో అన్ లైన్ లో ఉండి ఇంటిపన్నులు కడుతుంన్న ప్పుడు అన్ లైన్ ప్రక్రియ చెసినప్పుడు అధికారులకు. రిజర్వ్ ఫారెస్ట్ అని తెలియ లేదా. ఇప్పుడు ప్రభుత్వ పతాకాలు కోసం దరఖాస్తు చేసుకుంటే మీరు నివసిస్తున్న భూమి రిజర్వ్ ఫారెస్ట్ అని అధికారులు. చేతులుదులుపు తున్నారు. దశబ్దల కాలం నుండి గిరిజనులు వారి పూర్వికుల నుండి గ్రామానికి దూరంగా ఉండడంతో వారికి వచ్చే ప్రభుత్వ నిధులు అందకుంట గ్రామస్థాయి అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని. మరో ప్రక్క ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వారి ప్రచారాల కోసం మాగూడెం గుర్తుకు వస్తది.కానీ ప్రభుత్వ పథకాలంటే,అటు అధికారులకు, ఇటు నాయకులకు, గూడెంలోని ప్రజాలు గుర్తుకు రారని వాపోతున్నారు.ఇప్పటికైనా దయచేసి గూడెం వాసులకు ప్రభుత్వ పతాకాలు అందేలా చర్యలు తీసుకోవాలని నాయకుపు గుడెం ప్రజలు అధికారులను, నాయకులను, గిరిజనులు కోరుతున్నారు.

# అందరి సహకారంతో టాలెంట్ టెస్ట్ విజయవంతం

### -భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం
### -ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు రఘు



**కోదాడ,జనవరి 31 (నినాదం న్యూస్):** కోదాడ నియోజకవర్గం ఎలక్రా ్టనిక్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి టాలెంట్ టెస్ట్ విజయవంతం చేసిన యూనియన్ సభ్యులకు, వివిధ పాఠశాల విద్యార్థులకు యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు శుక్రవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. టెస్ట్ కు ఐదు మండలాల నుండి సుమారు వందమంది పైగా విద్యార్థులు హాజరు కావడం పట్ల యూనియన్ పక్షాన ఆనందోత్సవాలు వ్యక్తం చేసారు. టెస్ట్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా హాజరైన టిపిసిసి డెలికేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో యూనియన్ పక్షాన మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# కోదాడ వాసి మామిడి రామారావుకి డాక్టరేట్

### -సామాజిక సేవ ,విద్యలో డాక్టరేట్ ప్రధానం
### -కుమ్మరి బిడ్డకు డాక్టరేట్



**కోదాడ,జనవరి 31 (నినాదం న్యూస్):** కోదాడవాసి మామిడి రామారావు కి సామాజిక సేవ విద్యలో చేసిన కృషికి గుర్తింపుగా వెల్ ఎడ్యుకేషనల్ ఎండ్ పీస్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని కానిస్ట్యూషనల్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ అందించినట్లు ఆయన ఓ ప్రకటనలో శుక్రవారం తెలిపారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామంలోని కుమ్మరి కులానికి చెందిన మామిడి రామారావు సామాజిక సేవ విద్యలు డాక్టరేట్ అందడంతో కుల బంధువులు, స్థానిక నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎన్ ఏ ఎఫ్ ఈ డి డైరెక్టర్, ఎంపీ అశోక్ తాకూర్, పాల్గొన్నారని తెలిపారు.

# వాహన పన్నును సకాలంలో చెల్లించాలి

### -జిల్లా రవాణా అధికారి పి.రంగారావు

**పెద్దపల్లి, జనవరి 30(నినాదం న్యూస్):** జిల్లాలోని వాహనదారులందరూ సకాలంలో వాహన పన్నులను చెల్లించాలని జిల్లా రవాణా అధికారి పి.రంగారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని వాణిజ్య,వాణిజ్యేతర వాహనదారులు వాహన పన్నును సకాలంలో రవాణా శాఖకు చెల్లించాల్సి ఉంటుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో సుమారు 3 వేల 120 వాహనాలు వాహన పన్ను చెల్లించకుండా తిరుగుతున్నాయని తెలిపారు.వాహన పన్నులు సకాలంలో చెల్లించని యెడల వాహన తనిఖీలలో భాగంగా పట్టుకుంటే చెల్లించాల్సిన వాహన పన్నుపై అపరాధ రుసుము మొదటి నెల 50 శాతం,రెండవ నెల 100 శాతం,మూడవ నెల 200 శాతం అదనంగా వసూలు చేయబడుతుందని జిల్లా రవాణా అధికారి పి.రంగారావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘటన స్థలాన్ని పరిశీలించిన సిర్పూర్ ఎమ్మెల్యే

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 31(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర వసతి గృహంలో శుక్రవారం మధ్యాహ్నం గ్యాస్ సిలిండర్ లీకై మంటలు చెలరేగాయి. సంఘటన విషయాన్ని తెలుసుకొని సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు వసతి గృహాన్ని సందర్శించారు.ఈ సంఘటనలో పాక్షికంగా దెబ్బతిన్న కిచెన్ షెడ్డు మరియు హాస్టలు డార్మిటరీలను పరిశీలించారు.విద్యార్థులతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకొన్నారు. చదువుపై శ్రద్ధ పెట్టాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు అద్దె భవనంలో దుర్భరమైన స్థితిలో చదువుకుంటున్నారని, ఈ విషయాన్ని ఎంజెపి గురుకుల సొసైటీ సెక్రటరీ



దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత భవనం నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా గురుకులాలు అద్దె భవనంలో నడుస్తున్నాయని, ప్రభుత్వం వెంటనే శాశ్వత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని, కేంద్ర ప్రభుత్వం గురుకుల భవనాల నిర్మాణానికి సహాయం అందిస్తుందని తెలియజేశారు. ఆయనతో పాటు పలువురు భాజపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వామ్మో.. టచ్ ఆసుపత్రి

**వైద్యం వికటించి మహిళ మృతి**

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 31 (నినాదం న్యూస్): జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. వైద్యం వికటించి మృతి చెందిందని బాధిత కుటుంబ బంధువులు ఆరోపించారు. దండేపల్లి మండలం కన్నెపల్లి గ్రామానికి చెందిన రాజేశ్వరి అనే మహిళకు చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు గురువారం రాత్రి మంచిర్యాల పట్టణంలోని టచ్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు గుండెకు యాంజియోగ్రామ్ చేసి స్టంట్స్ వేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూనే మృతి చెందింది.



వైద్యుల నిర్లక్ష్యం, వైద్యం వికటించడంతోనే మృతి చెందిందని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. మృత దేహంతో ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**వామ్మో ఆసుపత్రి..**

టచ్ ఆస్పత్రిలో నెల క్రితం ఓ వ్యక్తికి చాతి నొప్పితో రావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందు తూ మృతి చెందాడు. వైద్యుల నిర్లక్ష్యం వల్ల మృతి చెందాడని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ సంఘటన మరువక ముందే మళ్లీ ఆసుపత్రిలో మహిళ చికిత్స పొందుతూ మృతి చెందడంతో జిల్లా ప్రజలు వామ్మో ఆసుపత్రి అంటూ భయభ్రాంతులకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు విచారణ చేపట్టి ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

# ఎల్.ఆర్. ఎస్ దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**-ఫిబ్రవరి 20 లోపు పూర్తి చేయాలి**

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 31 (నినాదం న్యూస్):** లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్.-2020 లో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ కమిషనర్లు, నీటిపారుదల శాఖ అధికారులతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ప్రక్రియను ఫిబ్రవరి 20వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను వేగవంతం చేయాలని



తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వార్డుల నుంచి ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డ్, బయోమైనింగ్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. లక్సెట్టిపేట మున్సిపల్ పరిధిలో 10 లక్షల రూపాయల నిధులతో కంపోస్ట్ షెడ్డు నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రిసోర్స్ పర్సన్ సమన్వయంతో వార్డులలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తడి చెత్త, పొడి చెత్త లను వేరువేరుగా నిల్వచేసి అందించేలా వివరించాలని తెలిపారు. అన్ని వార్డులలో నిరంతరాయంగా ప్రతిరోజు త్రాగునీటి సరఫరా జరిగేలా పర్యవేక్షించాలని, వేసవికాలం సమీపిస్తున్నందున తాగునీటి సరఫరాపై ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ, సరైన అనుమతులు లేని నిర్మాణాలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, సరైన అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం

**కోరుట్ల, జనవరి 31:** వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కోరుట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షుడు మోటూరి రాజు అధ్యక్షతన అర్చకులు పాలెపు శర్మ వైదిక నిర్వహణలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రంగురంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ముందుగా పుణ్యాహవాచనం గణపతి పూజ, హోమం, అనంతరం అమ్మ వారి ఉత్సవ విగ్రహానికి ఫల పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజ, వాసవి మాత పారాయణం చేశారు. ఈ సందర్భంగా వాసవి సీనియర్ సిటిజన్ క్లబ్, వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పడిగేల శ్రీనివాస్ అమ్మవారికి ఒడి బియ్యం, పట్టు వస్త్రాలను భక్తి మేళాలతో ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. కొత్తపెల్లి భాస్కర్, డా. సంపత్ కుమార్ ఉత్సవానికి అన్నదాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు, ముక్క రాము, సంఘ కార్యదర్శి బుడిక శ్రీకాంత్, కోశాధికారి సంతోష్ పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా ఆర్టిఏ మెంబర్‌గా సురేష్ నియామకం



**మంథని టౌన్ జనవరి 31 (నినాదం న్యూస్ )**

పెద్దపల్లి జిల్లా రవాణా శాఖ మెంబర్ గా మంథని సురేష్ నియామకం కాగా ప్రభుత్వము నుండి జారీ అయిన నియామక పత్రాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా మంథని సురేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తకు అవకాశం కల్పించామని, కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి ప్రాధాన్యత ఉంటుందని పేదవాడైన, బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన నాయి బ్రాహ్మణ సామాజిక వర్గం వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో రావడానికి ,కాంగ్రెస్ పార్టీలో చాలా ఏళ్ళ ుగా చురుకుగా అంకిత భావంతో పనిచేస్తున్న నా సన్నిహితుడు మంథని సురేష్ కు జిల్లా రవాణా శాఖ మెంబర్ గా నామినేట్ చేశామన్నారు ,పని చేసే వారికి పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుందని అందుకు సురేష్ ఉదాహరణ అని అభినందించారు. సురేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నా పేరు ప్రతిపాదన చేసి నన్ను నియమించడం పట్ల నా ఆరాధ్య దైవం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, సీనియర్ నాయకులు నర్సింగారావు, పేరవేన లింగయ్య యాదవ్, అజీమ్ ఖాన్, కుదుదుల వెంకన్న, మంథని సత్యం, ఎరుకల ప్రవీణ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదూల శ్రీకాంత్,ఆరెల్లి కిరణ్ గౌడ్, ఎరుకల రమేష్ బాబు, దాది క్రాంతి, ఎరుకల సురేష్, చంద్రు విజయ్, , మంథని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ..



**మంథని జనవరి 31( నినాదం న్యూస్):**

ముత్తారం మండల కేంద్రంలో శుక్రవారం ఎస్ఐ గోపతీ నరేష్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాల తనిఖీలు చేపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి పట్టుపడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు. హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని తెలియజేశారు. సరైన పత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కాకూడదన్నారు.వాహనాలకు సంబంధించి అన్ని ధృవీకరణ పత్రాలు వెంట వుండేలా చూసుకోవాలన్నారు.ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైష్ణవి రెస్టారెంట్ కి పదివేల జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు

**గోదావరిఖని జనవరి 31 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం అధికారులు శుక్రవారం ఐ బి కాలనీ లోని వైష్ణవి ఫ్యామిలీ రెస్టారెంట్ లో తనిఖీలు నిర్వహించి, నాణ్యతా ప్రమాణాలు పాటించని అపరిశుభ్ర ఆహార పదార్థాలు గుర్తించి పది వేల రూపాయల జరిమానా విధించారు. ఈ తనిఖీలలో రామగుండం నగర పాలక సంస్థ హెల్త్ అసిస్టెంట్ కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సిబ్బంది శ్రీకాంత్ , శ్రావణ్ , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.